అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 20 జనవరి 2026 పేజీలు : 04

పద్యాలతో సత్యం, సమానత్వం చాటింది యోగివేమనే..!!

రిబ్బన్ కత్తిరించి విగ్రహాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను సమాజానికి అందించారని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వేమన సందేశాలను

మిగతా 3లో...

- యోగివేమన విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ
- భారీ గజమాలతో మంత్రిని సన్మానించిన తెలుగు రెడ్డి తమ్ముళ్లు
- రిబ్బన్ కత్తిరించి విగ్రహావిష్కరణ చేసిన మంత్రి
- వేడుకలకు హాజరై రెడ్డి కమ్యూనిటీ భవనానికి...రూ.60 లక్షలు మంజూరు చేసిన ఎంపి పార్థసారథి
- వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఉషశ్రీ, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మంత్రి సవితమ్మను గజమాలతో సన్మానిస్తున్న టిడిపి నేతలు

గోరంట్ల, జనవరి 19 ప్రభాతవార్త

ప్రజాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన యోగివేమన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండల రెడ్డి సంఘం పిలుపు మేరకు మంత్రి సవితమ్మ సోమవారం హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ స్థలానికి మంత్రి రాగానే మండల తెలుగుదేశం పార్టీ రెడ్డి నేతలు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సన్మానిస్తూ బాణాసంచా పేల్చుతూ మంత్రికి స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ప్రజాకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా గోరంట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన యోగి వేమన విగ్రహాన్నిరాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ యోగి

పోలీస్ శాఖ ప్రక్షాళన దిశగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

సస్పెన్షన్‌కు గురైన సిఐ శివాంజనేయులు, ఎస్సై గోపి , కానిస్టేబుల్ రామాంజనేయులు

పుట్టపర్తి, జనవరి 19, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో ఎలాంటి రౌడీయిజం కు పాల్పడ కుండా రౌడీల ఆట కట్టించడంతోపాటు, అవినీతి, నిర్లక్ష్య ధోరణి వహించే పోలీస్ అధికారుల పై శాఖపరమైన చర్యలు తీసుకుంటూ పోలీస్ శాఖను ప్రక్షాళన దిశగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్లో అవినీతికి పాల్పడి సివిల్, భూ తగాదాల్లో తలదుర్చి అవక తవకులకు పాల్పడిన సిఐ శివాంజనేయులుపై చర్యలు తీసుకున్నారు. అలాగే జిల్లాలోని తనకల్లు పోలీస్ స్టేషన్ ముందు జరిగిన హత్య కేసు సంఘటనలో నిర్లక్ష్యం వహించిన ఆ స్టేషన్ ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ రామాంజనేయులు పై సస్పెన్షన్ వేటు వేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని డ్రోన్ల సహాయంతో పేకాట స్థావరాలపై ఎప్పటికప్పుడు దాడులు నిర్వ హిస్తూ

ముగ్గురు పోలీసు అధికారుల సస్పెన్షన్

జూదరుల ఆట కట్టిస్తు న్నారు. ఏమైనా దౌర్జన్యం, హత్య, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను వారి స్వగ్రామాల్లో ఊరేగిస్తూ ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవంటూ సందేశాన్ని ప్రజల్లో చేరవేస్తున్నారు. అలాగే పోలీసు శాఖలో సైతం అవినీతికి పాల్పడిన, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వేటు తప్పదంటూ ఎస్పీ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ హెచ్చరికలు జారీ చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోట్లు విలువ చేసే స్థలం ఉన్నా

ఆచరణలో అమలకు నోచుకోని రెడ్డి కళ్యాణ మండపం

- ప్రతిఏటా వేమన జయంతి రోజు నేతల నోట ప్రస్తావన - ముందుకు సాగని ప్రతిపాదనలు
- ఐదు ఎకరాలు స్థలం ఉన్నా ప్రహరీ గోడ కట్టలేకున్నారు - అందరూ పెద్ద పెద్ద రెడ్లే కానీ కళ్యాణ మండపానికి ఎందుకు చొరవ తీసుకోవడం లేదు?

అనంతపురం, జనవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లా కేంద్రంలో అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ తరఫున కోట్లాది రూపాయలు విలువ చేసే దాదాపు 5 ఎకరాల స్థలం ఉన్నప్పటికీ కళ్యాణ మండపం నిర్మాణ పనులు చేపట్టే విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. అందర్నీ లౌక్యంగా కలుపుకెళ్లే ఇద్దరు ముగ్గురు బలమైన నాయకులు ఒక తాటిపైకి వచ్చి కళ్యాణ మండపం నిర్మాణం విషయాన్ని ఎందుకు భుజాలపైకి ఎత్తుకోరు అన్నది ప్రశ్నార్థకంగా మారింది.. కమ్మ లకు, బలిజలకు, కురుబలకు, వాల్మీకులకు, ఇలా వివిధ కులస్తులకు అనంతపురం నగరంలో ఆయా కుల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో కళ్యాణ మండపాలున్నాయి. ఆయా కళ్యాణ మండపాల్లో ఆయా కులస్తులకు వివాహ సమయంలో తక్కువ రుసుమును తీసుకుంటున్నారు. ఆయా కళ్యాణ మండపాల ద్వారా వచ్చే ఆదాయంతో వివిధ సంక్షేమ, సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నాయి. ఆ విధంగా రెడ్డి కులస్తుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కళ్యాణ మండపం ను ఆర్డీవో ఆఫీసు సమీపంలో నిర్మించే విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది ..2013 సంవత్సరంలో 7 ఎకరాలను అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ పేరుతో కొనుగోలు చేశారు. దాతలు ద్వారా సేకరించిన డబ్బుతో పాటు కొంచెం మొత్తాన్ని నేతలతో అప్పుగా తెచ్చి అప్పట్లో స్థలాన్ని కొనుగోలు చేశారు. కొన్ని ఏళ్ల తర్వాత స్తలం కొనుగోళ్లకు తీసుకున్న అప్పులు చెల్లించేందుకు 7 ఎకరాల్లో రెండు ఎకరాలన్నీ వారి డబ్బును పూర్తిగా చెల్లించినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఐదు ఎకరాలు సొసైటీ పేరుతో పక్కాగా ఉన్నట్లు నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు. అయితే సంబంధించి స్తలం చుట్టూ కనీసం ప్రహరీ గోడ కూడా నిర్మించిన స్థితి లో నాయకులు ఉన్నారు అని అసంతృప్తి వ్యక్తం చేసే వారు కూడా లేకపోలేదు. రెడ్డి కళ్యాణమండపం నిర్మాణం విషయ ంలో రెడ్ల లో ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రెడ్డి సంక్షేమ సంఘ ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, రిటైర్డ్ అధికారులు తదితరులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి కళ్యాణ మండపం నిర్మాణం విషయం ఎందుకు చర్చించడం లేదు? ఎందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించడం లేదు? ఎదురవుతున్న ప్రతిబంధకాల విషయంలో అందరూ సమిష్టిగా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. రెడ్డి కళ్యాణమండపం నిర్మాణం కోసం గతంలో కొందరు అహర్నిశలు పోరాడారు. వారిలో కొందరు వయస్సు రిత్యా బాధ్యతల నుంచి తప్పుకోగా మరికొందరు కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న వేమన విగ్రహం వద్ద ప్రతి ఏటా నిర్వహించినట్లే విశ్వ కవి యోగివేమన జయంతి వేడుకలను సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ వేడుకల్లో గత ఏడాది చర్చకు వచ్చినట్లే ఈ ఏడాది కూడా అనంతపురంలో రెడ్డి కళ్యాణమండపం నిర్మించే విషయం చర్చకు వచ్చింది. కొందరు నేత డూమ్ ధామ్ అన్నారు. ఈ విషయంలో అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీలో కీలకంగా పనిచేసే బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్ రెడ్డి ఇందుకు సంబంధించి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశాడు. ఆయన మాటల్లోనే... అనంతపురంలో రెడ్డి కళ్యాణమండపం నిర్మాణం కోసం ఐదు ఎకరాలు పక్కాగా ఉంది. ఇందులో ఎవరు అనుమాన పడాల్సిన అవసరం లేదు. కళ్యాణమండపం నిర్మాణం కోసం అహుడాకు దరఖాస్తు చేసుకున్నాం. వాళ్ల నిబంధన ప్రకారం అన్ని పేపర్లు సమర్పించాం.. అహుడ నిబంధన ప్రకారం కళ్యాణ మండపానికి రెండు రోడ్లు ఉండాలని నిబంధన ఉందని, మీరు ఒక రోడ్డు చూపించారు మరో రోడ్డు చూపించండి అని అహుడ వారు అడిగారు. రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణం కోసం ఉన్న స్థలం పొడవు ఎక్కువగా ఉంది వెడల్పు తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో రెండు రోడ్లకు స్థలం వదిలితే స్థలం తక్కువ అవుతుందని నిర్వాహకులం అనుకున్నాం. ఈ పరిస్థితుల్లో అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడుగా ప్రస్తుతం ఉన్న వై .వి .శివారెడ్డి ఆ ప్రాంతంలో తనకున్న స్థలాల్లో లేఅవుట్లు వేసినప్పుడు రెడ్డి కళ్యాణమండపం కోసం మరో దారి వదిలేందుకు అంగీకరించారు. ప్రస్తుతం వై.వి శివా రెడ్డి విదేశాల్లో ఉన్నారు అని ఆయన ఇక్కడికి వచ్చాక సాధ్యమంత త్వరలో సంబంధించిన పనులు మొదలు పెడతాం. వచ్చే మార్చి, ఏప్రిల్ నెలలో అనంతపురంలో రెడ్డి కళ్యాణ మండపానికి పనులు మొదలు పెట్టాలని ఆలోచనలో ఉన్నాము.. అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీకి ట్రెజరర్ గా ఏజీ వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు. అహుడా అప్రూవల్ లేకున్నా కళ్యాణ్ మండపం పనులు చేపట్టొచ్చని మనలో కొందరు చెబుతున్నారు. అయితే అహుడా అప్రూవల్ ఉంటే నిబంధన ప్రకారం పనులు చేపట్టవచ్చని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని,దాతలు కూడా ఎక్కువ మంది స్పందిస్తారని మా అభిప్రాయం ఉంది.. రెడ్డి వెల్ఫేర్ సొసైటీ తరఫున మొదట్లో చైర్మన్గా ఉన్న గాంధీ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బి నారాయణ రెడ్డి సోదరుడు రెడ్డప్ప రెడ్డి ఇతర సోదరులు , దాడి తోట వెంకటరెడ్డి,, తిప్పారెడ్డి కుమారుడు శివారెడ్డి ఎంతో కృషి చేశారు. భారీగా సొంత నిధులు వెచ్చించారు. అనంతపురం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులుగా ఉన్న గాంధీరెడ్డి ఆరోగ్య కారణాలతో తప్పుకొని వై వి శివారెడ్డికి బాధ్యతలు అప్పగించి హైదరాబాద్ కి వెళ్లారు. ఆ తర్వాత రెడ్డి వెల్ఫేర్ సొసైటీలో చాలామంది కమిటీ మెంబర్ ఉన్నారు. అయితే ఏడు ఎనిమిది మంది మాత్రమే యాక్టివ్ గా పాల్గొంటున్నామని, రాబోయే రోజుల్లో ఇందుకు సంబంధించి పనులు ముందుకు తీసుకెళ్తామని రెడ్డి వెల్ఫేర్ సొసైటీ తరఫున రాజశేఖర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై .విశ్వేశ్వర్ రెడ్డి, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు తోపుదుర్తి ఆత్మ రామిరెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు అనంత చంద్రారెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,వేమన రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు గోప గోపాల్ రెడ్డి, శేషారెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణవేణి తదితరులు ఉన్నారు. సమావేశంలో పలువురు ప్రసంగాల్లో రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కళ్యాణమండపం త్వరగా కట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను

సమాజానికి అందించిన మహనీయుడు యోగి వేమన

సభలో యోగివేమన స్మారక గీతం సిడిని ఆవిష్కరిస్తున్న మంత్రి ,ఎమ్మెల్యేలు, సభకు హాజరైన అభిమానులు, ప్రజలు, విద్యార్థులు

- రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ
- ఘనంగా ప్రభుత్వ పరంగా వేమన జయంతి ఉత్సవాలు
- పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ హాజరు

గాండ్లపెంట(కటారుపల్లి), జనవరి 19:(ప్రభాతవార్త)

విశ్వ కవి, ప్రజాకవి యోగి వేమన తన పద్యాల ద్వారా సత్యం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను సమాజానికి అందించారు. కుల, మత భేదాలకు అతీతంగా సామాజిక సామరస్యాన్ని నెలకొల్పడమే వేమన బోధనల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు సవితమ్మ తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లి గ్రామంలో సోమవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా, పండుగ వాతావరణంలో కన్నుల పండువగా విశ్వకవి, ప్రజాకవి యోగివేమన రాష్ట్రస్థాయి జయంతోత్సవాలు 2026 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి నుంచి కటారుపల్లి యోగివేమన స్మారక కేంద్రం వరకు సాంప్రదాయ చెక్కభజన బృంద కళాకారులు, దప్పు వాయిద్యాలు, "యోగివేమన పద్యాల" ప్లకార్డులతో వందలాది విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఎంపీ బీకే పార్థసారథి, శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులందరూ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ... వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త అని కొనియాడారు. విశ్వదాభిరామ వినురవేమ అంటూ వేమన రాసిన పద్యాలు తెలుగునాట ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. సామాన్యులకు అర్థమయ్యేలా తెలుగు వాడుక భాషలో పద్యాలు బోధిస్తూ, సామాజిక చైతన్యానికి వేమన ఎంతో కృషి చేశారన్నారు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు ఇలా ఒకటేమిటి కనిపించిన ప్రతి సమాజంలోని రుగ్మతులపైనా వేమన కలం ఝుళిపించారన్నారు. వేమన కనుమూసిన కటారుపల్లి గ్రామంలోనే ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం ఆనందకర విషయమన్నారు. వేమన సందేశాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ... ప్రజాకవి యోగివేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగివేమన జయంతోత్సవాన్ని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం విశేషం అన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలు, అహంకారం, అసమానతలను ప్రశ్నిస్తూ సూటిగా, ఘాటుగా, నిజాన్ని నిర్భయంగా చెప్పిన యదార్థవాది. సాధనమున పనులు సమకూరు ధరణిలోన అని వేమన చెప్పారు. అయితే కష్టపడి పని చేస్తారో వారికి అన్ని పనులు సమకూరుతాయని ఆనాడే ఆయన కష్టపడే తత్వాన్ని బోధించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వేమన బోధనలను గుర్తుంచుకొని సమాజంలో ఉన్నతంగా ఎదగాలి అని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ... సమాజంలో సామాజిక, ఆధ్యాత్మిక, మూఢాచారాలు, కుల మతాలకు అతీతంగా పామరులకు సైతం అర్థమయ్యేలా చైతన్యం కలిగిస్తూ తన పద్యాలతో విశ్వకవిగా మహనీయుడు యోగివేమన. ఇతను ఒక వర్గానికి చెందిన వాడిగా కాకుండా... భోగి నుండి యోగిగా మారి ప్రజాకవిగా స్ఫూర్తిదాయకమైన వెలుతురు ఇచ్చిన వాడిగా అందరి మన్ననలను అందుకున్నారు. సత్యసాయి జిల్లాలో ఉన్న ప్రాంతాలన్ని ఒక టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కూడా గొప్ప సంకల్పంతో ఉన్నారు.. ఆ దిశగా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... శతాబ్దాల క్రిందటే సామాజిక రుగ్మతలను అర్థం చేసుకొని.. తన చిన్న పద్యాలతో ప్రజా చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడు యోగివేమన అన్నారు. మూఢనమ్మకాలను సూటిగా ప్రశ్నించేలా... అక్షరాలనే సరాలుగా మార్చి.. సామాన్యుని భాషలో సూటిగా స్పష్టంగా చెప్పిన ప్రజాకవి అని పేర్కొన్నారు. వేమన చూపిన మార్గంలో పయనించి సమాజ నిర్మాణానికి మనమందరం దోహదపడేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

టూరిజం సర్క్యూట్ కోసం కృషి చేస్తా ఎమ్మెల్యే కందికుంట..

ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... నేటి ఆర్టిఫిషియల్ యుగంలో కూడా 17వ శతాబ్దిలో పాడిన ఒక మహనీయుని స్మరించుకుంటున్నామంటే యోగివేమన ఎంత గొప్ప ప్రజా

ఎమ్మెల్యే కందికుంటను సన్మానిస్తున్న దృశ్యం

కవో మనమందరము గుర్తుంచు కోవాలన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి చిన్న చిన్న పదాలతో సమాజ చైతన్యాన్ని కలిగించిన విశ్వ కవి ప్రజా కవి యోగివేమన. ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తామన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అందరి పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుతున్న మన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ ప్రాంతం, నియోజకవర్గానికి మంచి చేయడానికి అలాగే కటారుపల్లె ,

మిగతా 3లో...

ఎటువంటి అవాంతరాలు లేకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రవాణా, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు ఇతర అన్ని సంబంధిత విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో 52 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు, 42 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఇంటర్ । ఇయర్ నీతి శాస్త్రం మానవతా విలువలపై పరీక్ష ఈనెల 21న, ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ 23న , ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు 27 నుండి ఫిబ్రవరి 10 వరకు ఉదయం 9.00 గం. నుండీ మధ్యాహ్నం 12.00 గం. వరకు, మధ్యాహ్నం 2.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జనరల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 01 నుండి 10వ తేదీ వరకు ఉదయం 9.00 గం. నుండీ మధ్యాహ్నం 12.00 గం. వరకు మధ్యాహ్నం 2.00 గం. నుండి సాయంత్రం 5.00 గం. వరకు ఉంటాయన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఉదయం 9.00 గం. నుండి మధ్యాహ్నం 12.00 గం. వరకు ఉంటాయన్నారు. పరీక్షల సమయంలో అక్రమాలకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్షలు పూర్తిగా సి సి కెమెరాల నిఘాలో నిర్వహించబడతాయని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ : 6,443 మంది వొకేషనల్ : 2,687 మంది థియరీ పరీక్షలకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ 11,737 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ 12,112 మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పోలీస్ భద్రత, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, తాగునీరు, రవాణా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు లోనుకాకుండా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ ఎన్. చెన్నకేశవ ప్రసాద్, పరీక్షల కమిటీ సభ్యులు ఆర్. రామరాజు , వై. ప్రశాంతి , ఎం.ఎస్. ప్రశాంత్, బి.ఆర్. జయచంద్ర, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న డిఆర్ఓ సూర్యనారాయణరెడ్డి

పిజిఆర్ఎస్ అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలి

- ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జనవరి19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ స్వీకరించారు. ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్పి శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 390 అర్జీలను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గడువు తీరిన అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. ఆయా శాఖల అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడాలని, స్వయంగా మాట్లాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం ముఖ్యమైనదని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ ఉంచకుండా అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. అలాగే ఈనెల 26వతేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లను సకాలంలో చేపట్టాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఏర్పాటు చేసే స్టాల్స్ ఫైనలైజ్ చేయాలని, శకటాలను ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా వ్యవసాయ అధికారి రవి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, హౌసింగ్ పిడి శైలజ, సిపిఓ అశోక్ కుమార్, జెడ్పి సిఈఓ శివశంకర్, డిపిఓ నాగరాజునాయుడు, డిఆర్డిఏ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, మైన్స్ డిడి ఆదినారాయణ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిసి వీర్రాజు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివా

ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

హిందూపురం టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

వేమనకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

మహాకవి యోగి వేమన జయంతి ఉత్సవాలు హిందూపురం పరిసర ప్రాంతాల్లో సోమవారం వైభవంగా జరిగాయి. హిందూపురం బెంగళూరు ప్రధాన రహదారిలో ఆటోనగర్ క్రాస్ వద్ద ఉన్న వేమన విగ్రహానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేమన విగ్రహాన్ని గతంలో సొంత ఖర్చుతో ఏర్పాటుచేసిన సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి తాజాగా విగ్రహం చుట్టూ లక్ష 80 వేల రూపాయల వ్యయంతో ఆధునికరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, డాక్టర్ అశ్వర్థ రెడ్డి, రెడ్డి జేఏసీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముదిరెడ్డిపల్లి లో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని చలివెందులలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైఎస్ఆర్సిపి ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి, రవీంద్రారెడ్డి, దివాకర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఎమ్మెల్యే కార్యదర్శి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, ఇతర టిడిపి నాయకులు కూడా హాజరయ్యారు.

వేడుకల్లో వైసీపీ నేత వేణు రెడ్డి

పలు హాస్టళ్లలో దోమల నివారణకై చర్యలు

బెలుగుప్ప, జనవరి 19 ప్రభాతవార్త

దోమల నివారణ మందును పిచికారి చేయిస్తున్న దృశ్యం

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని ఆరు మండలాలలో గల ప్రభుత్వ సంక్షేమ హాస్టలలో మలేరియా టీమ్ వర్కులను పెట్టి సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తమై మలాతీయన్ డబ్ల్యూడిపి 25 క్రిమిసంహారకమందును దోమల నివారణ కొరకై ఖాళీగా ఉన్న పలు బాలురు, బాలికల వసతి గృహాలలో భవిష్యత్తులో జ్వరాలు దరిచేరకుండా పిచికారి చేస్తున్నట్లు కళ్యాణదుర్గం డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య సోమవారము తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆయా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలసిబ్బంది, వైద్యాధిక బెళుగుప్ప మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీహెచ్ విజయకుమార్ సూపర్వైజర్ రమణ, వార్డెన్నాగరాజు, కేజీబీవీ నాగరత్నమ్మ, హెల్త్అసిస్టెంట్ గోవిందు, అజయ్, ఏఎన్ఎమ్స్ రాధమ్మ, భారతి, భవానీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమీక్ష..

రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ...

డివిజన్ల అధికారులతో మాట్లాడుతున్న రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ.

గుంతకల్ రైల్వే జనవరి 18: ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్ లో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై సమీక్ష నిర్వహించి న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వారు మాట్లాడుతూ రైలుకార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షాసమావేశాన్ని సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈసమీక్షాసమావేశంలో వివిధశాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రైల్వే జియం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ అధికారులతో మాట్లాడుతూ రైళ్లు సజావుగా నడపడానికి ట్రాక్ నిర్వహణ పనులు జరిగే ప్రదేశాలు ప్రాంతాలలో భద్రతనునిర్ధారించడం,రైలు కార్యకలాపాలలో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండటం మరియు భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా వారు పాటించడంపై సమీక్షించారు.లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతపై జరిగిన చర్చ సందర్భంగా, సాధారణ ప్రజలు రైల్వే ట్రాక్‌లను దాటవద్దని విజ్ఞప్తి చేశారు. రైల్వే జోన్ వ్యాప్తంగా అగ్నిమాపక భద్రతా చర్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని సూచించారు.. భద్రతను మెరుగు పరచడానికి రైళ్లలోని విద్యుత్ పరికరాల భద్రతపై జోన్ వ్యాప్తంగా నిర్వహించిన భద్రతా తనిఖీలను ఆయన సమీక్షించారు. అధికారులు అగ్నిమాపక భద్రతకు సంబందించి మరియు ఎఫ్.ఎస్.డి.ఎస్ (ఫైర్ అండ్ స్మోక్ డిటెక్షన్ సిస్టమ్) పనితీరుపై జోన్‌లో చేపట్టిన ప్రత్యేక భద్రతా డ్రైవ్‌ల గురించి జనరల్ మేనేజర్‌కు వివరించారు. ఈ డ్రైవ్‌లను ముందుముందు కొనసాగించాలని ఆయన డి.ఆర్.ఏంలను ఆదేశించారు మరియు రైళ్ల లోపల మరియు స్టేషన్ ప్రాంగణంలో అగ్ని ప్రమాదాలకు సంబంధించిన ముందస్తు జాగ్రత్త బోర్డులను ప్రముఖంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రయాణీకులు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ప్రయాణీకులకు అప్రమత్తతపై అవగాహన కల్పించాలని సూచించారు. అగ్నిమాపక యంత్రాలు మరియు పొగ గుర్తింపు పరికరాలు వంటి అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలను అవసరాల మేర కొనుగోలు చేయడంలో చురుకైన ప్రణాళికలు రూపొందించాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలను గమనించినట్లయితే వాటిని క్షణమే పరిష్కరిస్తూ అసాధారణ సంఘటనలు జరుగకుండా నివారించడానికి సకాలంలో దోహదపడాలని జనరల్ మేనేజర్ అధికారులుకు మరియు సిబ్బందికి ఆదేశించారు.

ఎంపిడిఓ కార్యాలయంలో వేమన జయంతి

గుడిబండ జనవరి 19 ప్రభాతవార్త

వేమన జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కేశవరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు కవి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.తదనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో పద్యాలు రచించి సమాజంలో అసమానతలను తొలగించడానికి తెలుగుకవి వేమనకృషి చేశారనికొనియాడారు.ఈకార్యక్రమంలో డిప్యూటీఎంపిడిఓనాగరాజునాయక్, పరిపాలన అధికారి రెహమాన్,ఎపిఓజగదీష్,జెఈజగదీష్, పంచాయతీకార్యదర్శి దివాకర్,టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్,తిరుమలగౌడ్,పవిత్ర, లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈరన్న, మంజునాథ్,మారుతి, రమేష్, గోవిందరాజు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంటిలో దొంగతనం

85 గ్రాముల బంగారు చోరీ

హిందూపురం టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న సిఐ కరీం, సిబ్బంది.

హిందూపురం పట్టణం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని దశరథ రామయ్య కాలనీ ప్రజావతి రోడ్డులో తాళం వేసిన ఇంటిలో దొంగతనం జరిగింది. 85 గ్రాముల బంగారం చోరీ జరిగినట్లు రెండవ పట్టణ సీఐ కరీం తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు తులసి నాయక్ ఎనిమిది రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు అంతా జాతరకు వెళ్లారు. జాతర ముగించుకొని ఆదివారం రాత్రి ఇంటికి రాగా ఇంటి వెనుక ఉన్న కిటికీలు తెరిచి దొంగలు చొరబడినట్లు గుర్తించారు. బీరువాలో ఉన్న ఒక చైను, ఐదు ఉంగరాలు, మొత్తం 85 గ్రాముల బంగారం చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. ఘటనపై రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ కరీం తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

హిందూపురం జనవరి 19 ప్రభాతవార్త

భోజనం అందిస్తున్న చక్రవర్తి

హీరో కొణిదెల వరుణ్ తేజ్ 36వ జన్మదినం సందర్భంగా సోమవారం హిందూపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనాథలుగా వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పండుటాకుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రశంసనీయం. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును వృద్ధులతో కలిసి చక్రి కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అందరికీ భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో లింగా, అంజి, పృథ్వి, మారుతి, ఇందు, ఈశ్వర్, అవినాష్, నటరాజ్ పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం.. నలుగురు అరెస్ట్

కంబదూరు, జనవరి 19, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని ఐపార్స్ పల్లి గ్రామ శివార్లలో అక్రమంగా నాటు సారా తయారుచేసి ,విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ సోమవారం మీడియా తెలిపారు. రాబడిన సమాచారం మేరకు సార స్థావరాలపై దాడులు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. వారి వద్ద నుంచి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలియజేశారు. మండలంలో నాటు సారా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

సొల్లాపురం, కౌకుంట్ల మధ్య రహదారి ప్రక్కన మాదకరమైన గుంత...

పొంచి ఉన్న ప్రమాదం తక్షణమే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్.

కనేకల్లు జనవరి 19 ప్రభాతవార్త

పరమాదంగా ఉన్న రోడ్డు పక్కన పెద్ద గుంత

మండల పరిధిలోని సొల్లాపురం గ్రామం సమీపంలో ఉన్న సొల్లాపురం-కౌకుంట్ల గ్రామాల మధ్య వెళ్లే తారు రోడ్ రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడింది. సొల్లాపురం గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ సమస్య తలెత్తినట్లు గ్రామస్తులు తెలిపారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన చిన్న కాలువపై ఉన్న రోడ్డు భాగం క్రింద భాగాన పూర్తిగా గుంతపడి, అర్థం దారి కోతకు గురైంది. బయటకు కనిపించకపోయినా లోపల భాగం పూర్తిగా ఖాళీగా ఉండటంతో ఇది ఎప్పుడైనా పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా కనేకల్ నుంచి అనంతపురం వైపు వెళ్లే వాహనాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. ప్రస్తుతం ఏర్పడిన గుంతను తక్షణమే సరిచేయకపోతే, మరికొన్ని రోజుల్లో రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ దారిని గమనిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రానుపోను ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగకముందే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్తులు, ప్రయాణికులు రోడ్డు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

బంగారు రుణాలపై వడ్డీతో రెన్యువల్ చేయండి - దేవర రామ్మోహన్

జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన రామ్మోహన్

తాడిమర్రి జనవరి 19 (ప్రభాత వార్త)

బంగారు రుణాలపై కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న తాడిమర్రి బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్

మండలంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారు రుణాలపై రుణము+ వడ్డీ మొత్తం ఒకేసారి చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని తెలపడంతో రుణగ్రహీతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ విషయం మండల బిజెపి కన్వీనర్ రామ్మోహన్ దృష్టికి కొంతమంది రుణ గ్రహీతలు తీసుకెళ్లారు. రామ్మోహన్ సోమవారం జరిగిన "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ద్వారా సమస్యను వివరించారు. బంగారు రుణ దాతలు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వడ్డీ తీసుకొని రెన్యువల్ చేయాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమనాయుడు, గోవిందు గంగులప్ప, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఐక్యరాజ్య సమితి యూనెస్కో ప్రపంచ బాషా గొప్ప కవుల్లో యోగివేమనను గుర్తించడం గర్వకారణం

యోగివేమన జయంతి ఉత్సవాల వేదికలో ప్రసంగించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం జనవరి 19 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

విశ్వకవిగా యోగివేమనకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఐక్య రాజ్య సమితి యూనెస్కో విభాగం ప్రపంచ బాషా కవులలో యోగివేమన ను గుర్తించడం మన రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నా రు. సోమవారం కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం కటారుపల్లిలో యోగివేమన జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పండుగగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చేనేత, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, స్థానిక శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజుతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ విశ్వకవి యోగివేమన సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలు, మూఢ విశ్వాశాలపై పద్యరూపంలో పాడుతూ వాటిని రూపుమాపెందుకు గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి జ్ఞాన భోద చేసి విశ్వ కవిగా ప్రసిద్ధి చెందారని అన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం గర్వకారణం అన్నారు.

బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువ పనులు పరిశీలించనున్న ఎమ్మెల్యే అమిలినేని, విప్ కాలువ

కళ్యాణదుర్గం జనవరి 19 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం, రాయదు ర్గం నియోజకవర్గాలకు వర ప్రసాదిని అయినా బీటీపీ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువ నిర్మాణపు పనులను మంగళవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పరిశీలించనున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోయినా ఎన్నికలలో ఇచ్చిన మాట నిలుపుకునేందుకు సుమారు 1000 కోట్ల విలువైన కాలువల నిర్మాణపు పనులను కొనసాగిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామం వద్ద జరుగుతున్న కాలువ నిర్మాణపు పనులను టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి పరిశీలించ నున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న నిర్మాణపు పనుల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, మరింత వేగంగా నిర్మాణపు పనులు సాగేందుకు కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజా వేదికలో మీడియా సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్

చిలమత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం చిలమత్తూరు మండలంలోని ఎగువ తుమ్మలకుంట, చేనేపల్లి, నళ్లరాలపల్లి, వడ్డిపల్లి, కనిశెట్టిపల్లి, కోడూరు, మధురేపల్లి, కందూరు పరై, కొడికొండ గ్రామాల్లో ఉపాధి హామీ చట్టంపై అవగాహన కల్పిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 2006లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను వామపక్షాల ఒత్తిడితో తీసుకు వచ్చారని ఈ చట్టంలో పని హక్కు గ్యారెంటీ ఉందని, రాష్ట్ర ప్రభుత్వాలకు 10 శాతం నిధులు నుండి 40 శాతంకు పెంచారని, ఇది రాష్ట్రాల పైన భారం పడుతుందని, కూలీలుకు పని కల్పించడానికి భారం అవుతుందన్నారు, మహాత్మాగాంధీ పేరు తీసివేయడం అంటే దేశ ప్రజలను అవమానించడమేనన్నారు. కొత్తగా తీసుకు వచ్చిన చట్టంలో ఫేస్ యాప్ పెట్టారని, రెండు పూటలా పని పెట్టారని, మేట్లకు ప్రోత్సాహం తీసివేశారని, టెంట్లు, మెడికల్ కిట్లు, ఇతర సదుపాయాలు తీసివేశారని ఇదంతా భవిష్యత్‌లో ఉపాధి హామీ చట్టంను ఎత్తివేయడానికి వేసిన పథకం అన్నారు, వెంటనే కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను అమలు చేసి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు పెంచాలని, రోజు కూలీ 600 రూపాయిలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్, నరసింహ, లక్ష్మినారాయణ, ఆదినారాయణప్ప, శంకర్‌రెడ్డి, గంగరాజు, ఆదినారాయణరెడ్డి, నాగరాజు, గోపాలప్ప, నారాయణప్ప, ముద్దమ్మ, ఆదిలక్ష్మి, రామాంజనమ్మ, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం భూములను సేకరించాలి

-తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

లేపాక్షి, జనవరి 19 ప్రభాతవార్త

డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని కొండూరు గ్రామానికి చెందిన రైతులు చట్ట ప్రకారం తమ భూములను సేకరించాలని ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కొండూరు గ్రామ రైతు సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామిరెడ్డికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పెద్దన్న, సిద్ధారెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, దళిత సంఘం నాయకులు గోపాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ రైతులకు ఉన్న కొద్దిపాటి భూమిని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో బలవంతంగా భూసేకరణ చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పెనుకొండ ఆర్డీఒ, లేపాక్షి తహశీల్దార్ పేర్లపై భూ యజమానులు తమ భూములకు సంబంధించిన డి పట్టా ఫారం, పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డ్,బ్యాంక్ ఖాతానెంబర్ 30రోజుల్లోపు మండల రెవెన్యూ కార్యాలయంలో అందచేయాలని ఈ నెల 6వ తేదీన గ్రామ సచివాలయంలో నోటీసులు అంటించడాన్ని ఖండించారు. భూములు స్వాధీనం చేసుకోవాలన్నప్పుడు ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలన్నారు. రైతుల అభిప్రాయాలను సేకరించాలన్నారు. 70 శాతం మంది రైతులు భూములను అప్పగించేందుకు ఒప్పుకున్నప్పుడే భూ సేకరణ చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కొండూరు గ్రామ రైతులు రాజగోపాల్‌రెడ్డి, ఆదిరెడ్డి, రామచంద్ర, గోపాల్‌రెడ్డి, ఈశ్వరయ్య, అనిల్‌కుమార్, రూప సుజాతమ్మ, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రాకెట్ల పీహెచ్‌సీలో పాము కలకలం..!

-పరుగులు తీసిన రోగులు, సిబ్బంది

-కొత్త భవనాలను ప్రారంభించని దైన్యం

ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త

రాకెట్ల పీహెచ్‌సీ ఆవరణంలో పెద్ద నాగుపాము

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీ సోమవారం పాము కలకలం రేపింది. ఆరు అడుగుల పొడవు గల నాగుపాము ఒక్కసారిగా పీహెచ్‌సీలోకి ప్రవేశించడంతో వైద్యం కోసం వచ్చిన రోగులతో పాటు వైద్యులు, సిబ్బంది భయాందోళనకు గురై బయటకి పరుగులు పెట్టాల్సి వచ్చింది. కొదిసేపు పీహెచ్‌సీ ఆవరణంలో తిరిగిన నాగుపాము తరువాత అక్కడి నుండి వెళ్లిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పీహెచ్‌సీ భవనం శిథిలావస్థలో ఉండటం, ప్రహరీగోడ లేకపోవడంతో పాములు పీహెచ్‌సీలోని తరచూ వస్తున్నాయని సిబ్బంది వాపోతున్నారు. గ్రామంలో నూతన పీహెచ్‌సీ నిర్మించి సంవత్సరాలు గడిచిపోతున్నా దాన్ని ప్రారంభించకపోవడంతో ప్రతిరోజూ బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నామని వైద్యులు, సిబ్బంది వాపోతున్నారు. విచ్చవిడిగా సంచరిస్తున్న పాములు ఎవరినైనా కాటు వేసే ప్రమాదం పొంచి ఉందని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారులు వెంటనే పీహెచ్‌సీను నూతన భవనాల్లో మార్చాలని కోరుతున్నారు.

పీజీఆర్ఎస్‌పై వీడని అధికారుల నిర్లక్ష్యం..!!

- సగం మందికి పైగా డుమ్మా

- సమయపాలన పాటించని మరి కొంతమంది

గుంతకల్లు, జనవరి 19 ప్రభాతవార్త

పీజీఆర్ఎస్‌కు హాజరైన పలు శాఖల అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)పై అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సగం మందికి పైగా అధికారులు డుమ్మా కొట్టారు. మరి కొంతమంది సమయపాలన పాటించకుండా ఇష్టమొచ్చిన సమయానికి మొక్కుబడిగా వచ్చి వెళ్ళారు. మండల పరిధిలోని దాదాపు 27 శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట దాకా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి. అయితే కొంతమంది తీరిగ్గా 11 గంటలకు ఇలా వచ్చి అలా వెళుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నా వారు మాత్రం పెడచెవిన పెడుతూ ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాన్స్‌కో కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ

గుత్తి, జనవరి 19 ప్రభాతవార్త

ట్రాన్స్‌కో ఈఈ మాట్లాడుతూ దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ టారిఫ్‌ల వ్యవహారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్ కో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్ళై తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20, 22, 23 తేదీలతో పాటుగా 27న రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిటీ అథారిటీ చైర్మన్ వీడియో కాన్ఫరెన్స్‌లో వినియోగదారులతో మాట్లాడతారని వివరించారు. ప్రజానీకం అభిప్రాయాన్ని నేరుగా తెలుపవచ్చునని ఆయన తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మధ్యలో గంటసేపు భోజన విరామం ఉంటుందని ఆయన తెలిపారు.

లేపాక్షిలో ఘనంగా యోగివేమన జయంతి ఉత్సవాలు

యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో యోగివేమన జయంతి ఉత్సవాలు సో

03ATP19_03ATP19.qxd 19-01-2026 PM 11:01 Page 1

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ - కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

.జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

సహాయక సంఘాల మహిళలతో ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

పామిడి, జనవరి 19 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్ వద్ద ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమ వారం టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు బాసటగా నిలుస్తూ నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయటం వారి ఉత్పత్తులు కొనుగోలు చేసే విషయంలో ప్రత్యేక దృష్టిని సారించి ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా గిట్టుబాటు ధరను కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటా కందుల ధర రూ.7 వేల వరకు మాత్రమే ఉందని ఈక్రమంలో రైతులకు లబ్ది చేకూర్చాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం కందుల కనీస మద్దతు ధర రూ.8 వేలుగా నిర్ణయించందని అందువల్ల మార్క్‌ఫెడ్, నాఫెడ్ వారు నెలకొల్పిన కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళా సంక్షేమ పథకాల అమలులో సహకారం : ప్రభుత్వ మహిళా సంక్షేమ పథకాల అమలులో జెండర్ రిసోర్స్ సెంటర్ సాంకేతిక సహకారం అంది స్తుందని టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ వివరించారు. స్థానిక మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో ఏర్పాటైన జెండర్ రిసోర్స్ సెంటర్‌ను గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు సాంకేతిక సహాయం, శిక్షణ, నైపుణ్య అభివృద్ధి, చట్టపరమైన సలహాలను అందించటం, హక్కులను శ్రేయస్సును పెంపొందించం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. జెండర్ రిసోర్స్ సెంటర్ అనేది మహిళల సాధికారిత కోసం ఏర్పాటు చేయబడిన కేంద్రమని ఇది ఆర్థిక సామాజిక న్యాయ మానశిక సమస్యలకు పరిష్కారాలను చూపించి వారికి భరోసాగా కల్పిస్తుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిపిఎం రవీంద్రబాబు, ఏపిఎం నల్లప్ప, మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత, మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మెన్ సూర్యప్రతాప్, వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్, మాజీ చైర్మెన్ కత్రమల ప్రభాకర్‌చౌదరీ, పి.కొత్త పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవ కుమార్, మాజీ రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, పట్టణ, రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, నాయకులు రాజేష్‌నాయక్, కరూరు శివశంకర్, వడ్డే ఆనంద్, గాధిలింగగౌడ్, మారుతీ వరప్రసాద్‌రెడ్డి, సుధర్శన్, వెంకటేష్, రంగస్వామి, బోయ శేఖర్, శ్రీనివాసులు, దేవదాస్, రా జు, సూర్యనారాయణరెడ్డి, భాస్కర్‌నాయుడు, నిరంజన్, సుంకప్ప, ఓబు లేసు, చీమల రాము, నాగిరెడ్డి, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, బిజేపి అధ్యక్షులు అంజినాయక్, నాయకురాలు పూజారి లక్ష్మిదేవి, వెలుగు సిసిలు, ఆనిమెటర్స్, సిఆర్‌పిలు, విఓ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

పీవీకేకే ఐటీ లో మీను, మెర్న్ స్టాక్ టెక్నాలజీపై వారం రోజుల శిక్షణ

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఎంఈఏఎన్, ఎంఈఆర్ఎన్ స్టాక్ సాంకేతికతపై వారం రోజుల సాంకేతిక శిక్షణ కార్యక్రమం నిర్వహిసున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 2026 జనవరి 19 నుండి 24 వరకు కళాశాల ప్రాంగణంలో జరుగనుంది.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఆధునిక వెబ్ డెవలప్‌మెంట్ టెక్నాలజీలు, రియల్ టైమ్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ స్కిల్స్పై నిపుణుల ద్వారా శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం డిగ్రీతో సరిపెట్టుకోకుండా, ఇండస్ట్రీకి అవసరమైన ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు సంపాదించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ ఎప్పటి కప్పుడు ఇలాంటి శిక్షణ కార్యక్ర మాలను నిర్వహి స్తూ విద్యార్థుల భవిష్యత్‌ను మరింత బలపరు స్తోందన్నారు. మీను, మెర్న్ వంటి ఆధునిక టెక్నాలజీలపై శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.సంతోష్ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగా ధిపతి డా. వెంకటేష్, పీవీకేకే ఐటీ కార్పోరేట్ ట్రైనర్ వహీదా, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

25 నుండి శ్రీ కొండమీద వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు

దేవరకొండ పై వెలసిన శ్రీ కొండమీదవేంకటరమణ స్వామి



దేవరకొండ ముఖచిత్రం

బుక్కరాయసముద్రం జనవరి 19 ప్రభాతవార్త

శ్రీ వెంకటరమణస్వామి స్వయంగా వెలసిన స్థానం శ్రీ దేవరకొండ అగ్ర భాగం భక్తుల కోరిన కోరికలను తీర్చు కల్పతరువుగా అనాధరక్షకుడుగా ఆర్తత్రాణపరాయణుడుగా వెలసిన స్వామియే ఈ కొండమీదరాయుడు కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు ఆ తిరుమల శ్రీనివాసుడు దేవరకొండ పై నెలకొన్న కోనేటిరాయుడు ఈ కొండమీదరాయుడు,అనేక వందల సంవత్సరాల నుండి ఈ స్వామికి ఉత్సవములు,నిత్యపూజలు జరుగుతున్నట్లు స్థానిక ప్రజలు వలన తెలుస్తుంది.

అనంతపురం జిల్లా మండల కేంద్ర మైన బుక్క రాయ సముద్రం గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్లు దూరంలో దేవరకొండ ఉ ంది, ఈ దేవరకొండ శిఖరభాగాన పుట్టశిలకే వెలసిన స్వామి కొండమీద రా యుడు,శ్రీ లక్ష్మి సహిత వేంకటేశ్వరుడే కొండమీద నెలకొన్నాడు. కాబట్టి కొండమీదరాయుడుగా భక్త జనావళి చేత పూజింపబడుతున్నాడు. శ్రీవారికి యేటేట రథోత్సవం ఇతర ఉత్సవాలు దాదాపు తొమ్మిది రోజులు జరుగుతాయి. ప్రతి సంవత్సరం మాఘ శుద్ద పౌర్ణమి రోజున రథోత్సవం జరుగుతుంది. మాఘ శుద్ద అష్టమి మొదలు బహుళ విదాయ వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క వాహనం పై అధిరోహింపచేసి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తారు.

స్వామివారి చరిత్ర ; పూర్వం ఈ దేవరకొండమీద గార్గేయ మహర్షి తపస్సు చేసినాడనీ,ఆయన నిరంతర తప:ఫలముగా శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రత్యక్షమై ఆయన కోర్కెలను తీర్చినాడనీ,ఈ కొండమీదనే స్థిరంగా నిలిచిపోయినాడనీ ప్రతీతి.శిలారూపంలో ఉన్నస్వామి భక్త పరాధీనుడుగ మనకు నిరంతరం సాక్షాత్కరిస్తున్నట్లు కనిపిస్తుంది.స్వామివారు వేంచేసి వుండే స్థలానికి వెనుకవైపు ఒక గుహవుంది.ఈ గుహ ప్రవేశద్వారం చిన్నగా మొదట కన్పించినా రాను రాను చాలా విశాల ంగా వుందినీ ఆ ప్రదేశమంతా మిక్కిలి కాంతివంతంగా విరాజిల్లుతేందని చెబుతారు.

శ్రీ కొండమీద వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు : శ్రీవారికి మాఘ మాసాన తొమ్మిదిరోజులు జరిగే ఉత్సవాల్లో మొదటి రోజు25వతేది మాఘ శుద్ద అష్టమి ఆదివారం ఉత్సవ విగ్రహాన్ని దేవరకొండ పైకి తీసుకు వెళుతారు,26న అక్కడే గార్గేయ గృహంలోని మూల విరాట్టుతోపాటు శ్రీవారికి పుణ్యహచవనం.ధ్వజారోహణం,అంకురార్పణం,నవకలశ స్థాపనం చేసిన తర్వాత సాయింకాలం వారిని బుక్కరాయసముద్రం గ్రామానికి తీసుకొ స్తారు. ఆ రోజు జరిపే ఉత్సవం పుష్పపల్లకిసేవ స్వామివారికి అనేక విధాలైన పుష్పాలతో అలంకరించి పూజలుచేసి పూలపల్లకిలో ఊరేగిస్తారు.27 సింహ వాహనం,28 శేషవా హనం,29 హనుమద్వాహనం,30 గరుడవాహనం,31 శ్వేత గజవాహనం,ఫిబ్రవరి 1 మాఘశుద్ద పౌర్ణమిన రథోత్సవం,ఈ రథోత్స వానికి ఉమ్మడి జిల్లా నుండే కాక తెలంగాణ,కర్నాటక,రాష్ట్రలనుండి పెద్దసం ఖ్యలో భక్తులు పాల్గొంటారు.అదేరోజు సాయింత్రం దేవరకొండ పై వెయ్యి లీటర్ల స్వచ్ఛమైన నెయ్యితో కొండమీదరాయుడుకి అఖండ దీపాన్ని వెలిగి స్తారు. 2న అశ్వవాహనం,3న హంసవాహనంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీసభ్యులు ఏర్పాట్లను చేస్తున్నారు.

పాత పావని హాస్పిటల్‌లోకి ఎవరు ప్రవేశించకుండా చర్యలు తీసుకోండి

- హాస్పిటల్ వివాదం కోర్టు పరిధిలో ఉంది - జిల్లా ఎస్పీని కోరిన సత్యనారాయణ రెడ్డి

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరం సాయి నగర్ మూడో క్రాస్‌లో ఉన్న పాత పావని హాస్పిటల్ వివాదం కోర్టులో ఉన్నందున హాస్పిటల్ లోకి ఎవరు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని మొగలి హనుమంత్ రెడ్డి అనే వ్యక్తి అనంతపురం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.. ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగరంలోని సాయి నగర్, 3వ క్రాస్‌లో గల పాత పావని హాస్పిటల్ కు సంబంధించిన ఆస్తి వివాదం నేపథ్యంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున, కేసులు పరిష్కారమయ్యేంతవరకు అక్కడికి ఎవ్వరూ ప్రవేశించకుండా తగు నిషేధాజ్ఞలు విధించవలసినదిగా మొగలి హనుమంత రెడ్డి, సన్/ఆఫ్ లేట్ తిప్పే స్వామి, వయస్సు సుమారు 74 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, తిమ్మాపురం గ్రామం, కంబదూరు మండలం, అనంతపురం జిల్లా. అను నేను వ్రాయించి ఇచ్చు వినయపూర్వక ఫిర్యాదు చేశారు. నాకు కుమారుడు అయిన మొగలి సత్యనారాయణ రెడ్డి, ప్రస్తుతం అనంతపురం నగరంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. నా కుమారుడు మొగలి సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, రాఘవేంద్ర రెడ్డి, శ్రీలత అనువారు కలిసి, అనంతపురం నగరంలోని సాయినగర్, మూడవ క్రాస్‌లో ఉన్న పాత పావని హాస్పిటల్ భవనాన్ని ఉమ్మడిగా కొనుగోలు చేశామన్నారు. సదరు ఆస్తి కొనుగోలులో నా కుమారుడు మొగలి సత్యనారాయణ రెడ్డి-30, శ్రీనివాసరావు-50, రాఘవేంద్ర రెడ్డి-15, శ్రీలత-5 వాటాలుగా పెట్టుబడి పెట్టి, సంయుక్త భాగస్వామ్యంగా కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాలక్రమంలో నా కుమారుడు సత్యనారాయణ రెడ్డి, మిగతా ముగ్గురు భాగస్తుల మధ్య తీవ్రమైన భేదాభిప్రాయాలు తలెత్తి, ఒకరికొకరు క్రిమినల్ కేసులు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా సదరు పాత పావని హాస్పిటల్ ఆస్తికి సంబంధించి సివిల్ కేసులు కూడా సంబంధిత న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్నవి. ఇలా ఉండగా.. వారి మధ్య ఉన్న వివాదాలు మరింత తీవ్రమై, 23-11-2025 తేదీన సదరు పాత పావని హాస్పిటల్ ప్రాంగణంలో విధ్వంసకర ఘటనలు చోటు చేసుకొని, ఆ విషయమై కూడా పరస్పరం క్రిమినల్ కేసులు అనంతపురం 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యాయి. ప్రస్తుతం నా కుమారుడు మొగలి సత్యనారాయణ రెడ్డి అనంతపురం జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. నా కుమారుడు జైలులో ఉండి, తనకు ఏ విధమైన సమాచారం లేకుండానే, మిగిలిన భాగస్తులైన శ్రీనివాసరావు, రాఘవేంద్ర రెడ్డి మరియు శ్రీలత అనువారు, కొంతమంది రౌడీ మూకలను వెంట తీసుకొని, వివాదంలో ఉన్న ఆ పాత పావని హాస్పిటల్‌లోకి అక్రమంగా ప్రవేశించి, అక్కడ పనులు నిర్వహిస్తున్నారని నాకు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. సదరు పాత పావని హాస్పిటల్ అనంతపురం నగర నడిబొడ్డున ఉండి, ఇప్పటికే ఆ ఆస్తి విషయమై అనేక క్రిమినల్ మరియు సివిల్ కేసులు నడుస్తున్న పరిస్థితిలో, ఈ విధమైన అక్రమ ప్రవేశాలు, చర్యలు కొనసాగితే శాంతిభద్రతలకు తీవ్ర భంగం కలిగే అవకాశం ఉన్నది. అందువలన, తమరు దయచేసి ఈ విషయం యొక్క గంభీరతను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత కేసులు పూర్తిగా పరిష్కారమయ్యేంతవరకు, సదరు పాత పావని హాస్పిటల్ ప్రాంగణంలోకి ఎవ్వరూ ప్రవేశించకుండా తగు నిషేధాజ్ఞలు విధించి, అక్కడ శాంతిభద్రతలు కాపాడే విధంగా పోలీస్ రక్షణ ఏర్పాటు చేయవలసిందిగా వినయపూర్వకంగా ప్రార్థించుచున్నానని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

జనవరి 22 మరియు 23 తేదీలలో బళ్లారిలో కళ్యాణ కర్ణాటక డివిజన్ స్థాయి బాడీబిల్డింగ్ పోటీ: జి.కె.స్వామి

మాట్లాడుతున్న జీకే స్వామి.

బళ్లారి జనవరి 19 ప్రభాతవార్త:

బళ్లారి జిల్లా ఫిట్‌నెస్ అసోసియేషన్ మరియు జి.కె.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు బళ్లారి జిల్లా ఫిట్‌నెస్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.కె. స్వామి మాట్లాడుతూ, జనవరి 22 మరియు 23 తేదీలలో కళ్యాణ కర్ణాటక డివిజన్ స్థాయి బాడీబిల్డింగ్ పోటీని ఫౌండేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం నగరంలోని ప్రెస్ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 22 మరియు 23 తేదీల్లో మహిళలు మరియు పురుషుల కోసం కళ్యాణ కర్ణాటక బాడీబిల్డింగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జి.కె. క్లాసిక్ సీజన్ 1 పేరుతో జరిగే ఈ పోటీలో ఈ సంవత్సరం మొత్తం 8 టోర్నమెంట్‌లను ప్లాన్ చేసినట్లు ఆయన తెలిపారు. టైటిల్ (మొదటి) విజేతకు రూ. 15,000, రెండవ రన్నరప్ విజేతకు రూ. 10,000, మూడవ స్థానంలో నిలిచిన వారికి రూ. 5,000 నగదు బహుమతిని అందజేస్తామని ఆయన తెలియజేశారు.ఈ బాడీబిల్డింగ్ పోటీలో దాదాపు 6,000 నుండి 7,000 మంది వరకు పాల్గొంటారని జీ.కె స్వామి వివరించారు. పోటీలు 55 కిలోల విభాగం నుండి ప్రార ంభమవు తాయని, జనవరి 22న బాడీబిల్డింగ్ మాత్రమే జరుగుతుందని, ఆ తర్వాత జనవరి 23న బళ్లారిలోని వాల్మీకి భవన్‌లో పవర్‌లిఫ్టింగ్ మరియు పురుషుల శరీర నిర్మాణ ఎలోటీలు జరుగుతాయని జీ.కే.స్వామి వివరించారు. కళ్యాణ్ కర్ణాటక ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున బాడీబిల్డింగ్ పోటీని నిర్వహించడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. ఈ పోటీలో పాల్గొనడానికి ప్రవేశ రుసుము రూ. 500. బళ్లారి జిల్లాలోని వివిధ జిమ్ యజమానులు మరియు ఆఫీస్ బేరర్లు రాఘు, జావిద్, చంద్ సహా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారని జి.కె. స్వామి తెలిపారు.

యోగి వేమన బోధనలతో కామ్రేడ్‌గా మారా - కెవి.రమణ వెల్లడి

మాట్లాడుతున్న కెవి.రమణ

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

విశ్వకవి, సామాజిక సంస్కర్త యోగి వేమన 360ఏళ్ల కిందట చేసిన బోధనలు అమూల్యమైనవని ఆయన బోధనలతోనే నేను కామ్రేడ్‌గా మారానని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి.రమణ అభిప్రాయ పడ్డారు. విశ్వకవి యోగి వేమన బోధనలను బట్టి నక్సలైట్ అనవచ్చు, కామ్రేడ్ అనవచ్చని ఆయన అభిప్రాయ పడ్డారు. 1600-1700 శతాబ్దంలో యోగి వేమన చేసిన రచనలు ఇప్పటికీ ఆచరింపదగినవిగా ఉన్నాయని ఆయన ఏ వర్గానియో, ఏ కులానికో పరిమితం కాదని, అందరి వాడని, సమాజంలో మార్గదర్శి అని ఆయన అభిప్రాయ పడ్డారు. యోగి వేమన రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో అనంతపురంలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద జరిగిన కార్యక్రమంలో యోగి వేమన గురించి మాట్లాడుతూ.. అప్పట్లోనే యోగి వేమన కట్టుబాట్లను విక్రయించుకుని బ్రాహ్మణ సమాజంపై దాడి చేశారని, మీ కోసమే అన్ని కట్టుబాట్లు పెట్టుకున్నారని తెలియజెప్పారన్నారు. ఈ పరిస్థితుల్లో బ్రాహ్మణులు అప్పట్లో తిరుగుబాటు చేశారని వేమారెడ్డి సూద్రుడని ఎర్ర వేమన్న అని, తిక్క వేమన్నగా చిత్రీకరించారని ఆయన గుర్తు చేశారు. సమాజంలో ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు ఒక అభ్యుదయ వాదిగా వేమన తన రచనల ద్వారా చేసిన పోరాటం అంతా ఇంతా కాదన్నారు. వేమన రాసిన పద్యాలు పాఠ్యపుస్తకాల్లో ఎ ప్పటి నుంచో ఉన్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకుని వేమన శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింద న్నారు. అప్పటి నుంచి విశ్వకవి యోగి వేమనకు ఇంకా ప్రాచుర్యం ఏర్పడిందన్నారు. జంతు బలులు చేయరాదని వేమన వాదించినట్లు ఆయన గుర్తు చేశారు. వేమన హేతువాదని శాస్త్ర వేత్తని, ఒక నక్సలైట్ అని కెవి.రమణ అభిప్రాయ పడ్డారు. వేమన రాసిన పద్యాలు, సైన్స్‌తో ముడిపడి ఉన్నాయని, మూఢ నమ్మకాలు పారద్రోలే విధంగా ఉన్నాయని ఆయన వివరించారు. తాను నల్లచెరువు మండలంలో జన్మించానని వేమన జయంతి వేడుకలను మా మండలంలో కూడా నిర్వహిస్తారని ఆ సమయంలో మా మేనమామ ఇంటి నుంచి జయంతి రోజు తీపి అన్నం తీసుకెళ్లే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. యోగి వేమన రచనలు, బోదనలు నా జీవితంలో ఎంతో ప్రభావితం చేశాయని, తాను కూడా కామ్రేడ్‌గా మారడానికి ఎంతో తోడ్పడ్డాయని, నేటి యువతీ యువకులు వేమన ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని నొక్కి చెప్పారు.

యోగి వేమన విగ్రహానికి నివాళులు అర్పించిన అనంత చంద్రారెడ్డి

యోగి వేమన విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అనంత చంద్రారెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 19 ప్రభాతవార్త

విశ్వకవి యోగి వేమన విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, పలువురు నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యోగి వేమన జయంతి సందర్భంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న యోగి వేమన విగ్రహానికి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా తన పద్యాలతో గుర్తింపు పొందిన యోగి వేమన సమాధి మన జిల్లాలో ఉండటం మనమంత గర్వించ దగ్గ విషయమన్నారు. ఆయన చూపిన బాటలో పయనించడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, వైసిపి నేతలు కోనా రాజారెడ్డి, రామకృష్ణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డిలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

రాబోయే బడ్జెట్ రూపకల్పనపై సమీక్షించిన కమిషనర్ బాలస్వామి

రాబోయే బడ్జెట్ నిర్వహణ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలస్వామి, హాజరైన అధికారులు

అనంతపురం జనవరి 19 ప్రభాతవార్త

రాబోయే బడ్జెట్ రూపకల్పనపై నగరపాలక సంస్థ నందు కమిషనర్ తన చాంబర్లో సోమవారం సాయంత్రం ఆయా శాఖాధిపతులు, కింది స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 202526 సవరణలు, రానున్న ఆర్థిక సంవత్సరం 202627 కు అంచనాలు సకాలంలో రూపొందించాలని, ప్రతి అంశంపై క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి అవకతవకలు లేకుండా, అనుమానాలకు నివృత్తి లేకుండా రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగపు, సాధారణ పరిపాలన విభాగం అధికారులు పాల్గొన్నారు.

పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 122 పిటీషన్లు స్వీకరణ - జిల్లా ఎస్పీ పి, జగదీష్

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పి

అనంతపురం కలెక్టరేట్ జనవరి 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపిఎస్ సోమవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పి, జగదీష్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విని మణిదీప్ , అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

పద్యాలతో సత్యం, సమానత్వం చాటింది యోగివేమనే..!!

(మొదటి పేజీ తరువాయి) యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలకు మంత్రి సవితమ్మ అభినందనలు తెలిపారు.

రెడ్డి కమ్యూనిటీ భవనానికి రూ.60 లక్షలు ఎంపి నిధులు :

యోగివేమన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి హాజరై వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి పార్థసారథిని భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి పార్థసారథి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థన మేరకు కమ్యూనిటీ భవనానికై 60 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. 13వ శతాబ్దంలోనే తన సాహిత్యాలతో అనేక విప్లవాలకు నాంది పలికిన వ్యక్తి యోగివేమన అని ఎంపి కొనియాడారు.

కేరళ కళాకారులతో ర్యాలీలో సాంస్కృతిక కార్యక్రమాలు :

యోగివేమన విగ్రహావిష్కరణను పురస్కరించుకుని గోరంట్ల పట్టణంలోని విజయకుమార్ పెట్రోల్ బంక్ వద్ద నుంచి నూతనంగా ప్రారంభించిన యోగివేమన విగ్రహం వరకు మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేలాదిమందితో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ కళాకారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రెడ్డి సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం కళాసమితి : అనంతపురము

అనంతపురం న్యూటౌన్, జనవరి 19 ప్రభాతవార్త

అనంతపురము పట్టణములో తెలుగు పాటకు, తెలుగు మాటకు ఖ్యాతి తెచ్చి, పలు భాషల్లో సుమారు 40వేల పైచిలుకు సినిమా పాటలు పాడిన, గాన గంధర్వులు, ప్రఖ్యాత నేపథ్య గాయకులు ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం పేరిట కళాసమితి నిర్ణయం మేరకు కళాక్షేతం స్థాపించనున్నట్లు సమితి నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విశిష్ట కార్యక్రమానికి బాలూ నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని మీనాక్షమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవికాంత్ రమణ ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కళా క్షేత్ర ఏర్పాటులో భాగంగా ఫిబ్రవరి 22 ఆదివారం

సర్వం త్యాగం చేసిన మహనీయుడు యోగివేమన..!

- ఆయన కులంలో పుట్టడం పట్ల రెడ్లు గర్వించాలి..! - సాయం చేసేవాడే రెడ్డి..! - అప్పుచేసేన పదిమందికి సాయం చేసే గుణం ఉంటుంది..! - నమ్మకంతోనే అన్ని కులాల వారు రెడ్లను ఆదరిస్తున్నారు..! - ఆ నమ్మకాన్ని వమ్ము చేసుకోకూడదు..!

రాప్తాడు, జనవరి 19 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలో యోగివేమన నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ప్రపంచ శాంతి కోసం సర్వం త్యాగం చేసిన మహనీయుడు యోగివేమన అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో జరిగిన యోగి వేమన నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. వేమారెడ్డి తన సూక్తులతో ప్రపంచానికి దశా దిశా నిర్దేశించాడు. ఆయన ప్రపంచస్థాయిలో కీర్తి పొందాడు. అలాంటి వ్యక్తి కులంలో మనం పుట్టడం పట్ల గర్వించాలి. ఆయనకు కీర్తి ప్రతిష్టలు, గౌరవం నిలబడేలా మన వ్యవహార శైలి, అలవాట్లు ఉండాలి. రెడ్లు అందరూ ఐక్యతగా ఒకతాటిపై ఉండి యోగి వేమన ఆశయాలను కొనసాగిద్దాం. పదిమందికి సాయం చేసే వాడే రెడ్డి. అన్ని కులాలకు సాయం చేసేవాడే రెడ్డి. అప్పు చేసిన పదిమందికి సాయం చేసేవాడే రెడ్డి. అలాంటి గుణం ఉంది కాబట్టే అన్ని కులాల వారు నమ్మకంతో మనల్ని ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల్లోనూ అనేక మంది రెడ్లు ముఖ్య మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, తదితర ప్రజాప్ర తినిధులు అవుతున్నారు. ప్రజల నమ్మకాన్ని మనం పోగొట్టుకో కూడదు. రెడ్డి ముఖ్య మంత్రిగా ఉంటే మూడు పూటలా అన్నం తింటామనే నిరుపేదల నమ్మకాన్ని వమ్ము చేయకూడదు.

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

..సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి..

లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

గార్లదిన్నె,జనవరి 19, ప్రభాతవార్త:

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు పెన్నిధిలాంటిదని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆమె చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అశ్వర్థమ్మ లక్ష్మికి రూ.1,02,202, సుబ్రహ్మణ్యంకు రూ.68,306 విలువైన చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు. వైద్యపరంగా ఆపదలో ఉన్న పేదలకు సకాలంలో చికిత్స అందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.పార్టీలకు అతీతంగా అర్హతనే ప్రమాణంగా తీసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు నిధులను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సమస్యల నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

సకాలంలో పారదర్శకంగా ప్రజలకు రెవెన్యూ సేవలు అందాలి

- మెరుగైన రెవెన్యూ సేవలే లక్ష్యం కావాలి - జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

కదిరి, జనవరి 19 ప్రభాతవార్త

ప్రజలకు అందించే రెవెన్యూ సేవలు సకాలంలో, పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ హాలులో కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, రీసర్వే, జాయింట్ ఎల్పీఎంల అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు చేపట్టనున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీని పక్కగా నిర్వహించాలన్నారు. పౌర సరఫరాల నిత్యవసర వస్తువుల పంపిణీ, దీపం గ్యాస్ పథకం అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిజిఆర్ఎస్ ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించి ప్రజలకు నమ్మకం కలిగించేలా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జేసీ ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ వివిఎస్ శర్మ, సర్వే శాఖ ఏడి విజయ శాంతి, డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అధికారులు

రైతులకు ఊరటనిస్తున్న పప్పుశెనగ పంట దిగుబడి..!

- ఎకరాకు 5 నుంచి 9 క్వింటాళ్ల వరకు వస్తున్న దిగుబడి - జిల్లాలో 48,783 హెక్టార్లలో సాగైన పప్పుశెనగ పంట - మార్కెట్‌లో క్వింటాల్ రూ.5,500 వరకు ధర పలుకున్న వైనం - ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాల్ రూ.5,650 - కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటున్న రైతులు

ఉరవకొండ,

జనవరి 19 ప్రభాతవార్త

పప్పుశెనగ పంట దిగుబడి రైతులకు ఊరటనిస్తోంది. రబీ పంట కాలంలో సాగైన పప్పుశెనగ పంట కోతలు గత వారం రోజులుగా చురుగ్గా కొనసాగుతుండగా ఎకరానికి 5 నుంచి 9 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎండు తెగులు కారణంగా 10 నుంచి 15శాతం పంట దెబ్బతిని దిగుబడిపై ప్రభావం చూపిందని తెలుస్తోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో పంట క్వింటాల్ 5,200 రూపాయల నుండి 5,500 వరకు ధర పలుకుతుండగా ప్రభుత్వం కనీస మద్దతు ధరను క్వింటాల్ 5,650గా ప్రటికంచి ఉండటంతో ప్రభుత్వ కొనగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే...రబీ పంట కాలంలో అనంతపురం జిల్లా లో నల్లరేగడి భూములుగల 27 మండలాల్లో 48,783 హెక్టార్లలో పప్పు శెనగ పంట సాగుకాగా వ్యవసాయశాఖ పరిధిలోని ఒక్క ఉరవకొండ డివిజన్‌లోనే అత్యధికంగా 15,691 హెక్టార్లలో పంట సాగైంది. ఇందులో ఉరవకొండ మండలంలో 5,920 హెక్టార్లలో, వజ్రకరూరు మండలంలో 5,173 హెక్టార్లలో, విడపనకల్లు మండలంలో 4,361 హెక్టార్లలో, గుంతకల్లు మండలంలో 237 హెక్టార్లలో సాగైంది. సకాలంలో వర్షాలు కురిసిన ఫలితంగా పంట ఆశించిన మేర దిగుబడి వస్తుండటంతో ఎకరాకు 10 నుంచి 15వేల రూపాయల వరకు పెట్టుబడి ఖర్చులు పోను అంతో ఇంతో లాభపడు తామని రైతులు చెబుతున్నారు. అధిక వర్షాల కారణంగా 10 నుంచి 15శాతం పంట కొన్ని ప్రాంతంలో ఎండు, వేరుకుళ్ళు తెగుళ్లు ఆశించిన ఫలితంగా దెబ్బతినగా మిగిలిన ప్రాంతాల్లో ఆశించిన మేరకే దిగుబడి సమోదు అవుతోంది. అయితే పండించిన పంటలను మంచి ధరతో విక్రయించుకోవడా నికి రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ పప్పుశెనగ ధర 5,200 నుండి 5,500 వరకు ఉండగా పంటను నిల్వ ఉంచుకొని మంచి ధర వచ్చేవరకు వేచి చూడటానికి గోదాముల సౌకర్యం లేకపోవడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకే పంటను విక్రయిస్తున్నారు. ప్రభుత్వ పప్పుశెనగకు క్వింటాల్ మద్దతు ధరను 5,650 రూపాయలుగా నిర్ణయించగా కొనగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభిస్తే రైతులు నష్టపోకుండా చూడవచ్చు. ఇప్పటికే కొందరు రైతులు కర్నాటక ప్రాంతానికి పంటను తరలించి విక్రయించడమో లేక దళారులు నిర్ణయించిన ధరకు పంటను విక్రయించడం జరుగుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది.

కోతకు సిద్ధంగా ఉన్న పప్పుశెనగ పంట

పంటను కోసిన కుప్పలుగా వేసిన దృశ్యం

నూర్పిడి అనంతరం పప్పుశెనగ పంట

అనంతలో ఘనంగా విశ్వకవి వేమన జయంతి వేడుకలు

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త బ్యూరో

విశ్వకవి సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి ఉత్సవాలు అనంతపురం నగరంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న విశ్వకవి వేమన విగ్రహం వద్ద వేమన జయంతిని పురస్కరించుకుని యోగి వేమన రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి, అనంతపురం డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి.రమణ, వైసిపి జిల్లా నేతలు ఎరిస్వామిరెడ్డి, అనంత చంద్రారెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యోగి వేమనరెడ్డి సేవా సంఘం నాయకులు భోగా గోపాల్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ఎ.గోపాల్‌రెడ్డి, శేషా రెడ్డి, బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కృష్ణవేణి, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకవి యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఇతర వక్తలు మాట్లాడుతూ.. విశ్వక వి యోగి వేమన ఎన్నో ఏళ్ల కిందటే మూఢ నమ్మకాలు పాంరోలేందుకు, సమాజంలో రుగ్మతలను తొలగించేందుకు ఎన్నో పద్యాలు రాసి ప్రజల్లో చైతన్యం చేశారన్నారు. వేమన తాళ పత్ర గ్రంథాల్లో విశ్వదా బిరామ అంటూ ఎన్నో పద్యాలు రాశారని, వారు గుర్తు చేశారు. విశ్వకవి వేమన అన్ని వర్గాలకు చెందిన వారని ఆయన ఆశయాలను, ఆయన బోధనలను ప్రజల్లోకి తీసుకెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

తెలుగు భాషకు ఖండాంతర క్యాతిని అందించిన మహనీయుడు యోగి వేమన

- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, జనవరి 19 ప్రభాతవార్త

తెలుగు భాషకు ఖండాంతర ఖ్యాతిని అందించిన మహానీయుడు, సుప్రసిద్ధ కవి యోగి వేమన అని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు కొనియాడారు. మహాకవి యోగి వేమన జయంతిని పురస్కరించుకుని జెఎన్‌టియుఏ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరని, లోకోక్తి ఉందన్నారు. అద్భుతమైన కవిత్వం, అనంతమైన విలువలుగల, సలహాలు, సూచనలు, విలువలను తన పద్యాలలో ఇమర్చాడని పేర్కొన్నారు.

రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎంతో క్లిష్టమైన వేదాంత సారాన్ని సైతం అలవోకగా తేలిక మాటల్లో చెప్పడం యోగి వేమన ప్రత్యేకతగా నిలిచారన్నారు. తన పద్యాలను సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో వివరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యోగి వేమన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

ఉద్యోగుల పదోన్నతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 19 ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేని రీతిలో తమ పాలక వర్గ హయాంలో ఉద్యోగుల పదోన్నతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న 54 మందికి సీనిర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా అందించారు. జడ్పి సిఇఓ శివశంకర్‌తో కలిసి ఆమె 30 మంది జూనియర్ అసిస్టెంట్లు, 24 మంది టైపిస్టులకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన పాలక వర్గ హయాంలో అటెండర్ స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు పదోన్నతులు కల్పించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి సంస్థకు గుర్తింపు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, రియాజ్, జక్కుల శ్రీనివాసులుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతుల ఉత్తర్వులను అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ఉనికి కోసమే వైసీపీ విమర్శలు - టీడీపీ కౌంటర్ ప్రెస్ మీట్

హిందూపురం జనవరి 19 ప్రభాతవార్త

హిందూపురం పెద్ద చెరువుకు టిడిపి నాయకులు గండి కొట్టారని వైసిపి నాయకులు వేణురెడ్డి చేసిన విమర్శలు సరికాదని, ఆయన ఉనికి కోసమే పసలేని ఆరోపణలు చేశారని మున్సిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఉదయం వైసిపి ప్రెస్ మీట్ నిర్వహించిన అనంతరం కౌంటర్ గా టిడిపి స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. చైర్మన్ రమేష్ తో పాటు పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు నాగరాజు, శివశంకర్, కౌన్సిలర్ సతీష్ మాట్లాడారు. 20 రోజుల నుంచి సుగురు చెరువుకు నీరు ఇవ్వడం జరుగుతోందని కింది చెరువులకు కూడా సకాలంలో నీరు అందించాలన్న ఉద్దేశంతో నీటిని ఇవ్వడం జరిగింది అన్నారు. రైతులందరి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడాకే నీటిని ఇస్తున్నామన్నారు. కొద్ది రోజులకి సూగురు చెరువు కూడా పూర్తిగా నీరు ఇస్తామన్నారు. వైసిపి హాయంలో పెన్నానదిలో టిప్పర్లు పెట్టి అక్రమంగా మట్టిని బెంగళూరుకు తరలించ లేదా అంటూ వీడియోలు చూపిస్తూ ప్రశ్నించారు. హిందూ పురం నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేశారో డిబేట్ సిద్ధమా అంటూ సవాల్ చేశారు. 40 ఏళ్లుగా హిందూపురం ప్రజలు టిడిపి వైపు ఉన్నందునే ఇక్కడ గెలుస్తున్నామని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా తామే విజయం సాధిస్తామని జోస్యం చెప్పారు. అభివృద్ధిలో కలిసి రావాలని హితవు చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్ రాఘవేంద్ర నాయకులు అమర్నాథ్, శివకుమార్, పవన్ కుమార్, యుగంధర్, భార్గవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ రమేష్

టిడిపి ఆస్తుల రక్షణకే చెరువుకి గండి కొట్టారు - వైసీపీ నేత వేణురెడ్డి

హిందూపురం జనవరి 19 ప్రభాతవార్త

హిందూపురంలో పెద్ద చెరువుగా పిలవబడే సూగూరు చెరువు కు ఆదివారం గండి కొట్టడం వైసిపి, టిడిపి వర్గాలు పరస్పరం దుమ్మెత్తి పోసుకున్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి మీడియా సమావేశాన్ని సోమవారం ఉదయం ఏర్పాటు చేశారు.

చెరువుకు గండి కొట్టడానికి మీకేం హక్కు ఉంది.. మీరెవరు అంటూ ఎమ్మెల్యే పిఏ, టిడిపి నాయకులను ప్రశ్నించారు. ఒక చెరువు నిండినా కరువు పారినప్పుడు కింది చెరువులకు నీరు వెళ్లడం పరిపాటని అయితే ఇందుకు విరుద్ధంగా టిడిపి నాయకులకు చెందిన స్థలాలు మునిగిపోతాయన్న కారణంతో గండి కొట్టి రైతులు, ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగించారని ఆయన విమర్శించారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని అన్నారు. గత టిడిపి హయాంలో కొటిపి చెరువుకు స్థానిక రైతులు కొందరు గండికొట్టగా వారిపై అప్పటి టిడిపి ప్రభుత్వం కేసులు పెట్టగా ఇప్పటికే కోర్టులో కేసు నడుస్తున్నదన్నారు. ఇప్పుడు గండికొట్టిన మీపై కూడా కేసులు పెట్టవచ్చు కదా అంటూ ఉదహరించారు. మరోవైపు హిందూపురం నియోజకవర్గంలో రాత్రి వేళల్లో చెరువుల్లో నుంచి వందలాది సంఖ్యలో టిప్పర్లు, లారీలతో మట్టి ని తరలిస్తూ మాఫియా నడుస్తున్నది ఆని తీవ్రంగా ఆరోపించారు. ఎమ్మెల్యే కార్యాలయం కేంద్రంగా ఓ టిడిపి నాయకుని ముఖ్య అనుచరులు ఈ మాఫియా నడుపుతున్న విషయం అందరికీ తెలిసిందేనని ఆరోపించారు. నిజంగా రైతులు మట్టి తోలితే పగటిపూట తోలుతారే కానీ అర్ధరాత్రి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు.

మీడియాతో వైసిపి నేత వేణురెడ్డి

యోగివేమన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మంత్రి సవిత

పెనుకొండ జనవరి19 (ప్రభాతవార్త)

యోగివేమన జయంతి సందర్భంగా సోమవారం పెనుకొండ పట్టణంలోని యోగివేమన విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాకవి, సామాజిక సంస్కర్త,యోగి వేమన జయంతినీ కూటమి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి సవిత తెలిపారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజ చైతన్యం కోసం ప్రజా కవి సరళమైన భాషలో సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా తన కలం ద్వారా వేమన శతకం రచించి ప్రజల చైతన్యం కోసం వాటిని సమాజంలోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, సింగిల్ విండో చైర్ పర్సన్ పోతిరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణరెడ్డి, అమ్మవారి పల్లి వాసుదేవ రెడ్డి,బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,రెడ్డి సంగం నాయకులు టీచర్ మారుతి రెడ్డి,నరేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేమన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

పంచాయతీ స్థలం..కబ్జాలమయం..!

: రాయలచెరువులో 'స్థానిక' స్థలాలు పరాయిపరం
: రూ. 2 కోట్ల స్థలాల ఆక్రమణలపై అధికారుల చోద్యం

యాడికి(తాడిపత్రి), జనవరి19, ప్రభాతవార్తఃయాడికి మండలం రాయలచెరువు నడిబొడ్డున ఉన్న విలువైన స్థలాలను పరిరక్షించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతుండటంతో కబ్జాల పర్వం సాగుతోంది. లక్షలాది రూపాయల స్థలాలకు వేలాది రూపాయలు వెచ్చించి రక్షణ కల్పించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. రాయలచెరువు పంచాయతీలో అధికారుల కళ్లెదుటే కబ్జాలు కొనసాగుతున్నా చోద్యం చూస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారుల మధ్య సమన్వయ లోపం ఆక్రమణదారులకు వరంగా మారింది. రాయలచెరువులోని విలువైన పంచాయతీ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా సర్వే చేయించి వాటికి రక్షణ కల్పించమని 2019లోనే రాయలచెరువు గ్రామ ప్రజలు స్పందనలో విన్నవించినప్పటికీ నేటికీ సంబంధిత అధికారులు చొరవ చూపడం లేదు. రాయలచెరువులోని శివాలయం సమీపంలోని సామూహిక మరుగుదొడ్డి, అయ్యప్పస్వామి ఆలయం వెనుక ఉన్న సామూహిక మరుగు దొడ్డి, బస్టాండు సమీపంలోని మరుగుదొడ్డి స్థలం, జామియా మసీదు వీధి చివరనున్న సామూహిక మరుగుదొడ్డి, బస్టాండు వెనుకన నీటి శుద్ధి కేంద్రానికి కేటాయించిన పంచాయతీ స్థలం, నాభిశిల(బొడ్రాయి) సమీపంలోని బందలదొడ్డి స్థలం, పంచాయతీ కార్యాలయం సమీపంలోని పంచాయతీ స్థలాలు, ఆర్‌అండ్‌బీ బంగ్లా సమీపంలోని పంచాయతీ స్థలాలు కబ్జాలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని 09.09.2019లో జరిగిన స్పందనలో గ్రామ ప్రజలు కోరారు. దీంతో అప్పటి పంచాయతీ కార్యదర్శి ఈ స్థలాలకు హద్దులు చూపాలని, వాటికి రక్షణ చర్యలు చేపడతామని రెవెన్యూ అధికారులకు రాసిన లేఖ బుట్టదాఖలా అయ్యింది. రెవెన్యూ అధికారులు ఈ విలువైన పంచాయతీ స్థలాలకు హద్దులు చూపరు. .పంచాయతీ అధికారులు పట్టించుకోరు అన్న చందంగా పరిస్థితి దాపురించింది. ఈ పంచాయతీ స్థలాలు గ్రామం నడిబొడ్డున, బస్టాండుకు అతి సమీపంలోనూ ఉండటం మూలాన వాటి విలువ సుమారు రూ. 2 కోట్లు ఉంటుందని, దీంతో వాటిపై కబ్జాకత్తి విసురుతున్నారనే చర్చ నడుస్తోంది. పంచాయతీ అధికారులు నెలకు ఒకమారైనా సదరు స్థలాలను పరిశీలించకపోవడం, ఎప్పటికప్పుడు సిబ్బంది మారుతుండటంతో ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఈ స్థలాలు ఎక్కువగా జనావాసాల మధ్యన ఉండటంతో సమీపంలో ఉన్నవారు వీటిలోకి చొచ్చుకొస్తున్నారు. జాతీయ రహదారి పక్కన ఉన్న రాయలచెరువులో భూముల ధరలకు రెక్కలు రావడంతో ఖాళీగా కనిపించిన స్థలాన్ని కబ్జాచేయాలనే వారి సంఖ్య పెరిగిపోతోంది. వీటిపై కొరడా ఝుళిపించాల్సిన అధికార యంత్రాంగం రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఉదాసీనంగా వ్యవహరిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. పంచాయతీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా పంచాయతీ ఆస్తులైన గ్రామకంఠాలను, మరుగుదొడ్లను, ప్రభుత్వ పోరంబోకు స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీవో శశికళ స్పందిస్తూ ప్రస్తుతం జరుగుతున్న 'స్వామిత్ర' కార్యక్రమంలో వాటిని గుర్తించి ఆక్రమణలను తొలగించి రక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.

రాయలచెరువు మసీదు వీధి చివరన సామూహిక మరుగుదొడ్డి ఆక్రమణ

పిజిఆర్ఎస్ అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలి

- ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జనవరి 19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ స్వీకరించారు. ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 390 అర్జీలను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. గడువు తీరిన అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. ఆయా శాఖల అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడాలని, స్వయంగా మాట్లాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం ముఖ్యమైనదని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. క్షేత